సాక్షి విశాఖపట్నం

శనివారం । 1 । జూలై । 2023



'జగనన్నకు చెబుదాం'పై సమీక్ష

జగనన్నకు చెబుదాం కార్యక్రమం పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశించారు. IIలో



ప్రత్యక్ష దైవాలు వైద్యులు

స్వచ్ఛమైన తెల్లని కోటు, చెరగని చిరునవ్వు, ప్రాణాలు కాపాడే దేవుళ్లు. నేడు వైద్యుల దినోత్సవం.. IIలో

నేటి నుంచి గోధుమ పిండి పంపిణీ



మహారాణిపేట: జిల్లాలో శనివారం నుంచి తెలుపు రంగు రైస్ కార్డుదారులకు కిలో గోధుమ పిండి రూ.16 చొప్పన సరఫరా చేయనున్నట్లు డీఎస్‌వో సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశామన్నారు.



దట్టంగా కమ్ముకున్న పొగ

క్షణాల్లో మంటలు.. మిన్నంటిన హాహాకారాలు

ఫార్మాలో విషాదం

- అచ్యుతాపురం సెజ్‌లో భారీ అగ్నిప్రమాదం
- సాహితి ఫార్మాలో పేలిన రియాక్టర్లు
- ఇద్దరు కార్మికులు మృతి.. నలుగురి పరిస్థితి విషమం
- భయాందోళనలో కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు

రాంబిల్లి : గతంలో ఎన్నడూ చూడని విధంగా అగ్ని కీలలు.. ఆకాశాన్ని అంటుతున్నట్టుగా ఎగసి పడుతున్న మంటలు.. దట్టంగా కమ్ముకున్న పొగ.. భారీ శబ్దాలు.. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి.. హాహాకారాలు చేస్తూ కార్మికుల పరుగులు.. సమీప గ్రామాల ప్రజల్లో భయాందోళన.. ఇదీ శుక్రవారం అచ్యుతాపురం –రాంబిల్లి సెజ్‌లోని సాహితి ఫార్మా పరిశ్రమలో పరిస్థితి. వివరాలు.. ఉదయం యూనిట్‌లో ఎ–షిఫ్ట్‌కు 35 మంది కార్మికులు హాజరయ్యారు. సాల్వెంట్ లోడింగ్ చేస్తుండగా 11.10 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. క్షణాల్లో వ్యాపించాయి. ఈ క్రమంలో సమీపంలో ఉన్న రెండు రియాక్టర్లు భారీ శబ్దంతో పేలాయి. పొగలు, మంటలు, భారీ శబ్దాలతో ఈ ప్రాంతం దద్దరిల్లిపోయింది. దిక్కు తోచని కార్మికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు గాయపడ్డారు. వీరిలో అచ్యుతాపురం మండలం జంగాలపాలేనికి చెందిన పైల సత్తిబాబు(35), విజయనగరానికి చెందిన తిరుపతి(28)లను విశాఖ కేజీహెచ్‌కు తరలించగా అక్కడ మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన రాంబిల్లి మండలం పంచదార్లకు చెందిన ఎస్.నూకినాయుడు(48), భువనేశ్వర్‌కు చెందిన రామేశ్వర్(40), నక్కపల్లికి చెందిన ఎస్.అప్పారావు(43), అనకాపల్లి మండలం రేబాకకు చెందిన ఎస్.రాజుబాబు(23)లు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని అధికారులు తెలిపారు. కొండ కొప్పాకకు చెందిన సంతోష్‌కుమార్ స్వల్ప గాయాలతో అచ్యుతాపురం స్టార్ జెన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఏడు ఫైరింజన్లతో మంటలను అదుపుచేయవలసి వచ్చింది. మంటలు అదుపు చేసే ప్రయత్నంలో మరో ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది గాయపడ్డారు.

పేలిన సాల్వెంట్ రియాక్టర్

సాల్వెంట్ లోడింగ్ చేస్తుండగా మంటలు చెలరేగి ఈ ప్రమాదం చోటుచేసుకుందని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు. మంటలు వ్యాపించడం వల్ల రియాక్టర్లు పేలినట్టు చెప్పారు. సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఉదయం 11.10కి ఈ ప్రమాదం జరిగిందని తమకు సమాచారం వచ్చిన వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి మంటలు అదుపు చేసి, క్షతగాత్రుల తరలింపు, ఇతర చర్యలు తీసుకున్నామన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించట్లేదు

కంపెనీల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్నా అధికారులు పట్టించుకోలేదని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. కంపెనీ వద్ద ప్రమాద పరిస్థితిని ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ల తీరు దారుణంగా ఉందన్నారు. తగిన భద్రతా చర్యలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరగవన్నారు. విచారణ తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఎస్పీ మురళీకృష్ణ, ఆర్డీవో, తహసీల్దార్ ఇతర అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

అగ్నిమాపక సిబ్బందికి చికిత్స

అనకాపల్లిటౌన్: సాహితీ ఫార్మా కంపెనీలో మంటలు ఆర్పుతుండగా గాయపడిన విశాఖలోని మర్రిపాలెం అగ్నిమాపకదళానికి చెందిన ముగ్గురు సిబ్బందికి స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స అందజేశారు. ఈ ప్రమాదంలో విశాల్‌షాబీ, లాలం రాఘవ, బాలకృష్ణలు గాయపడ్డారు. వీరికి ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ పరీక్షించి, చికిత్స అందజేశారు. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

రేపటి నుంచి రాయితీపై టమాటా

సీతమ్మధార: సీతమ్మధార, ఎంవీపీకాలనీ, గోపాలపట్నం, కంచరపాలెం, పెందుర్తి, పెదవాల్తేరు, నరసింహనగర్, మర్రిపాలెం రైతుబజారుల్లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి రాయితీపై కిలో టమాటా రూ.50 చొప్పున విక్రయించనున్నట్టు జేసీ కె.ఎస్.విశ్వనాథన్ తెలిపారు. మనిషికి ఒక్క కిలో టమాటా మాత్రమే విక్రయిస్తామని పేర్కొన్నారు.

న్యూస్‌రీల్

ఇండియన్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది వసతి భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న నేవీ అధికారులు

సింధియా : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలతో ఇండియన్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది కోసం విశాఖలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. వివాహిత కోస్ట్‌గార్డ్ సిబ్బంది కోసం 56 టైప్–2తో కూడిన 14 స్టోర్డ్ బిల్డింగ్‌ను సబార్డినేట్ ఆఫీసర్లు శంభునాయక్ ఝూ, అడ్మిరల్ షంషుల్లా, ఏడీయస్ అడ్మిరల్ యస్.పరమేష్‌లు కోస్ట్‌గార్డ్ కమాండర్ ప్రారంభించారు.

ఇస్రో స్టార్ట్ కార్యక్రమం నోడల్ ఏజెన్సీగా ఏయూ



ఉత్తర్వులు చూపుతున్న శ్రీనివాసరావు

ఏయూ క్యాంపస్: ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) నూతనంగా ప్రారంభించిన స్పేస్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ ట్రైనింగ్ (స్టార్ట్) ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి నోడల్ కేంద్రంగా ఏయూ ఎంపికైంది. భారతీయ శాస్త్రవేత్తలు, ఇస్రో కేంద్రాలు దీనిని సమన్వయం చేస్తూ నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఏయూకు చేరాయి, ఏయూ భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు ఉత్తర్వులను ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి సమక్షంలో, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు అందజేశారు.

టెలీ ఐసీయూ సర్వీసు కోసం మెడ్‌టెక్ జోన్ ఎంవోయూ

సాక్షి, విశాఖపట్నం: వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు ఏపీ మెడ్‌టెక్ జోన్ కేంద్రంగా నిలుస్తోంది. నూతన సాంకేతికతతో సరికొత్త ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకువస్తున్న సంస్థ తాజాగా సరికొత్త వైద్య విధానానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు సలహాలు, పరిష్కారానికి అందుబాటులో ఉన్న టెలీ వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించింది. ఐసీయూలో కూడా అత్యవసర వైద్య సేవలపై సందేహాలు, చికిత్సలు అందించేందుకు వీలుగా టెలీ ఐసీయూ సర్వీసులు అందించేందుకు సమాయత్తమైంది. ఇందుకోసం క్లౌడ్ ఫిజీషియన్ అనే సంస్థతో భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా గ్రామాల్లో ఉన్న పీహెచ్‌సీ, ఇతర ఆస్పత్రుల్లో రోగులకు అత్యవసర వైద్య సేవల విషయంలో సదరు సంస్థ వైద్యాధికారులు సూచనలు, సలహాలతో పాటు వైద్య సేవలు కూడా అందించే అవకాశం ఏర్పడనుంది.

జయహో.. జగన్నాథా

- నేత్రపర్వంగా తిరుగు రథయాత్ర
- దారి పొడవునా బ్రహ్మారథం పట్టిన భక్తులు

దాబాగార్డెన్స్: దేవదేవుడు జగన్నాథుడు.. తిరువీధుల్లో మరోసారి మెరిశాడు. భజనలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, భక్తి పారవశ్యం నడుమ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి సొంతింటికి శుక్రవారం తిరుగు పయనమయ్యాడు. టర్నర్ చౌల్ట్రీలోని గుండిచా మందిరంలో 11 రోజులుగా భక్తులతో పూజలందుకున్న స్వామి తిరుగు రథయాత్ర ఆంజనేయస్వామి ఆలయం, పూర్ణామార్కెట్, ఏవీఎన్ కాలేజ్ డౌన్‌రోడ్డు మీదుగా టౌన్‌కొత్తరోడ్డులోని జగన్నాథస్వామి ఆలయానికి చేరుకుంది. ముందుగా ఆలయ ఈవో రాజగోపాల్‌రెడ్డి, దేవదాయ శాఖ సహాయ కమిషనర్, ఫెస్టివల్ ఆఫీసర్ కె.శిరీష, పలు ఆలయాల ఈవోలు, పలువురు ప్రముఖులు గుండిచా మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. దారి పొడవునా స్వామికి భక్తులు బ్రహ్మారథం పట్టారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు వేలాది మంది భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ జగన్నాథ నామస్మరణ మార్మోగిపోయింది. స్వామికి శనివారం సంప్రోక్షణ, పీఠారోహణ నిర్వహించనున్నట్టు అర్చకులు జగన్నాథాచార్యులు, రంగనాథాచార్యులు, ఏడిద సురేష్‌బాబు తెలిపారు. తిరుగు రథయాత్ర నేపథ్యంలో టర్నర్ చౌల్ట్రీ నుంచి టౌన్‌కొత్తరోడ్డు వరకు ట్రాఫిక్ మళ్లించారు. ఈ నెల 13న మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మళ్ల విజయప్రసాద్, అరుణకుమారి దంపతుల సహకారంతో అన్నదానం చేయనున్నట్టు ఆలయ ఈవో రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.



రథయాత్రలో పాల్గొన్న భక్తులు

లబ్ధిదారులకు 'సురక్ష'

- నేటి నుంచి జగనన్న సురక్ష క్యాంపులు
- జిల్లాలో తొలిరోజున 68 సచివాలయాల పరిధిలో నిర్వహణ
- ఇప్పటి వరకూ 10.298 మందికి టోకెన్ల జారీ

సాక్షి, విశాఖపట్నం : అర్హులైనా.. పథకాలు అందకుండా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇకపై అలాంటి కష్టాలు కూడా ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన సురక్ష క్యాంపులు జిల్లాలో శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 23 నుంచి 30వ తేదీ వరకూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు ఏం కావాలో తెలుసుకున్న వలంటీర్లు వారికి ప్రత్యేక టోకెన్ నంబర్లు జారీ చేశారు. ప్రతి ఇంటికీ వలంటీర్లు వెళ్లి ఆ ఇంటిలో ఉన్న వారికి ఏఏ పథకాలు అందుతున్నాయి.. లబ్ధిదారులుగా ఉండి కూడా.. పథకాలు దక్కకపోయినా.. వారి వివరాలు తీసుకున్నారు. ఆ కుటుంబంలో ఎవరికి ఏం అవసరం అనేది తెలుసుకొని.. ఏం చేస్తే.. వారు ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతారో.. అనే సర్వీస్ రిక్వెస్టులను రిజిస్టర్ చేసి ఇప్పటి వరకూ 10,298 మందికి టోకెన్ నంబర్లు జారీ చేశారు. వీరందరికీ శనివారం నిర్వహించనున్న మొట్టమొదటి జగనన్న సురక్ష క్యాంపుల్లో టోకెన్లకు అనుగుణంగా వారికి కావల్సిన ధ్రువపత్రాలు జారీ చేయనున్నారు. ఇందుకోసం మొత్తం 68 సచివాలయాల పరిధిలో జరగనున్న సురక్ష క్యాంపుల్లో మొత్తం 11 రకాల ధ్రువపత్రాలు, ఇతర లబ్ధి చేకూర్చనున్నారు. ఈ 11 రకాల సర్వీసులకు సంబంధించి ఉచిత సేవలు అందించనున్నారు. కలెక్టర్ డా.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, డీఆర్‌వో శ్రీనివాసమూర్తి ఈ క్యాంపులను పర్యవేక్షించనున్నారు. ములగాడ మండలంలో 241, పెందుర్తి మండలంలో 1070, విశాఖ రూరల్‌లో 1334, గోపాలపట్నంలో 1681, మహరాణిపేటలో 1091, గాజువాకలో 1224, భీమిలిలో 1922, ఆనందపురంలో 534, సీతమ్మధారలో 1191, పెదగంట్యాడలో 7, పద్మనాభం మండలంలో 3 టోకెన్స్ చొప్పున మొత్తం 10,298 టోకెన్స్ జారీ చేసినట్లు డీఎల్‌డీవో పూర్ణిమా దేవి తెలిపారు. ఇందులో ఇప్పటికే 2053 అభ్యర్థనల్ని పరిష్కరించినట్లు వివరించారు. మిగిలినవారందరి సమస్యల్ని క్యాంపులో ఉన్నతాధికారులు, సచివాలయ సిబ్బంది సమక్షంలో పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

రూ.4.48 కోట్ల ఆస్తిపన్ను వసూలు



జెడీస్‌కి చెక్కును అందజేస్తున్న స్టీల్‌ప్లాంట్ అధికారులు


గాజువాక: జీవీఎంసీ గాజువాక జోనల్ రెవెన్యూ అధికారులు శుక్రవారం రూ.4.48కోట్ల ఆస్తి పన్నును వసూలు చేశారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గానూ విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి రూ.3.42 కోట్లు, బీహెచ్‌ఈఎల్ నుంచి రూ.84.73 లక్షలతోపాటు ఇతర సంస్థలు, వ్యక్తుల నుంచి రూ.21.27లక్షలు వసూలైంది. వీటికి సంబంధించిన చెక్కులను ఆయా సంస్థల ప్రతినిధులు జీవీఎంసీ గాజువాక జోనల్ రెవెన్యూ అధికారులు సీహెచ్ రామనారాయణ, శ్రీకాంత్ సమక్షంలో జెడీస్ పి.సింహాచలంకు అందజేశారు.

3 నుంచి దూరవిద్య పరీక్షలు ప్రారంభం

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం యూజీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సులు రెండవ, మూడవ సంవత్సరం, డిప్లమో ఇన్ మ్యూజిక్(ద్వితీయ సంవత్సరం) పరీక్షలు ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు దూరవిద్య సంచాలకుడు ఆచార్య కె.విశ్వేశ్వరరావు తెలిపారు. మూడవ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తారు.సబ్బవరం పీఎంఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వి.వి.ఆర్.కనకమహాలక్ష్మి డిగ్రీ కళాశాల(తాటిచెట్ల పాలెం)లో, నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల కళాశాలలో పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల్లో జరిగిన మార్పును విద్యార్థులు గమనించాలని కోరారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను https://www.andhrauniversity&sde.com/ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

స్థాయీ సంఘంలో అన్ని అంశాలు ఆమోదం

అల్లిపురం: జీవీఎంసీ స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆజెండాలో పొందుపరిచిన 28 అంశాలు, ఒక టేబుల్ అంశంతో పాటు 29 అంశాలు ఆమోదం పొందినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన రూ.516.54 లక్షల పనులకు ఆమోదం తెలిపారన్నారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, డీసీ (రెవెన్యూ) ఫణిరాం, సీఎంవోహెచ్ డాక్టర్ నరేష్‌కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ఆర్జీవీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎ.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమణమూర్తి, మత్స్యరాజు పాల్గొన్నారు.



స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొన్న మేయర్ హరివెంకట కుమారి, సభ్యులు

న్యాయ హక్కులపై అవగాహన అవసరం

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): కార్మికులు, ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలకు న్యాయ హక్కులపై అవగాహన అవసరమని సీనియర్ సివిల్ జడ్జి, విశాఖ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి టి.ఎం.వెంకటశేషమ్మ అన్నారు. ఆటోనగర్‌లోని విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీయలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(వాసీవా) భవనంలో శుక్రవారం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు తను పనిచేసే చోట న్యాయపరమైన సమస్య వచ్చినప్పుడు తప్పనిసరిగా న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఇన్‌చార్జి జీఎం ఎం.వి.కరుణాకర్, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, కార్యదర్శి పి.వి.రామ్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి నవీన్, ఐలా కార్యదర్శి చీకటి సత్యనారాయణ, వాసీవా మాజీ ప్రతినిధి ఈ.కృష్ణప్రసాద్, పలువురు పారిశ్రామిక వేత్తలు, కార్మికులు, ఐలా, వాసీవా ఉద్యోగులు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

Adv. Feature

ప్రత్యక్ష దైవాలు వైద్యులు

మహారాణిపేట: స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయమైన చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరగని అంకితభావం, విసుగెరగని వృత్తి ప్రేమ వైద్యునికి సహజ ఆభరణాలు. ఈ ఆభరణాలు ధరించి వచ్చే వైద్యుడిని చూడగానే రోగికి సగం స్వస్థత చేకూరుతుంది. తల్లి జన్మనిస్తే.. వైద్యుడు పునర్జన్మనిస్తాడు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం. వైద్యుడు, రాజకీయ వేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ బీదాన్ చంద్ర రాయ్ సేవలకు గుర్తింపుగా డాక్టర్స్ డే జరుపుకుంటున్నాం.



జాయింట్ రీప్లేస్‌మెంట్‌కు కేరాఫ్ క్యూ1



రాష్ట్రంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అంటే గుర్తుకొచ్చేది ఆరిలోవ హెల్త్‌సిటీలోని క్యూ1ఆస్పత్రి. కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల్లో ప్రసిద్ధి గాంచిన డాక్టర్ రమణమూర్తి నేతృత్వంలో అత్యంత అనుభవజ్ఞులు, నిపుణులైన వైద్య బృందం, సిబ్బంది ఇక్కడ అందుబాటులో ఉన్నారు. రాష్ట్రంలో ప్రప్రథమ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్, కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీ సెంటర్ ఇదే. కీళ్ల మార్పిడికి ప్రత్యేకించి ప్రపంచస్థాయి అడ్వాన్స్‌డ్ లామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. కీళ్ల వ్యాధులను నిర్ధారించే అన్ని రకాల రేడియాలజీ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రపంచ దేశాల్లో లభించే ప్రతి కృత్రిమ జాయింట్ ఇక్కడ అందుబాటులో ఉంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన డాక్టర్ రమణమూర్తి 20 ఏళ్ల కాలంలో దాదాపు 25 వేల జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్ర చికిత్సలు చేశారు. అధునాతన టెక్నాలజీతో శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఆర్థరైటిస్‌లో కూడా వైద్య సేవలు అందిస్తున్నారు. శస్త్ర చికిత్స జరిగిన రెండో రోజు నుంచే నడక ప్రారంభించవచ్చని డాక్టర్ రమణమూర్తి తెలిపారు. చాలా మంది పురుషులతో పాటు మహిళలు, ముఖ్యంగా వృద్ధులు పని ఒత్తిడి, వయసు రీత్యా, వివిధ కారణాలతో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. వారికి రోబోటిక్ అసిస్టెడ్ కీళ్లమార్పిడి చికిత్స ద్వారా ఉపశమనం కలగజేయవచ్చని వివరించారు.

కంటి పాపలకు రక్ష



చిన్నారుల్లో కంటి సంరక్షణకు విశాలాక్షినగర్‌లోని విజన్ ట్రీ ఆస్పత్రి విశేషంగా కృషి చేస్తోంది. ఏటా చిన్న పిల్లలకు కంటి పరీక్షలు చేయించడం ద్వారా అంధత్వానికి గల కారణాలను ముందుగా గుర్తిస్తున్నారు. దీని వల్ల కొంతవరకు అంధత్వాన్ని నివారించవచ్చని డాక్టర్ మధు ఉద్దరాజు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కంటికి మేలు జరుగుతుందన్నారు. ఆకుకూరలు, క్యారెట్, పాలు, గుడ్లు, చేప వంటివి ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కళ్లకి సరైన విశ్రాంతి అవసరమని, ప్రతి రోజూ 7 నుంచి 8 గంటల వరకు నిద్రపోవాలన్నారు. ప్రతి రోజూ 40 నుంచి 60 నిమిషాల పాటు చిన్నారులు ఆరుబయట ఆటలు ఆడటం ద్వారా కంటికి మంచి జరుగుతుందన్నారు.

వైద్యం, సామాజిక సేవ



ఆ కుటుంబంలో మొత్తం వైద్యులుగా సేవలందిస్తున్నారు. డాక్టర్ గంటా వెంకటేశ్వర రావు జనరల్ ఫిజీషియన్‌గా, అతని భార్య గంటా లలిత గైనకాలజిస్ట్‌గా, కుమార్తె డాక్టర్ సునీత ప్లాస్టిక్ సర్జన్‌గా, అల్లుడు రఘు ఆర్థోపెడిక్ రంగంలో వైద్యుడిగా పని చేస్తున్నారు. 40 ఏళ్లగా వైద్య రంగంలో ఉంటూ విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. నీటి కోసం గిరిజనుల పడుతున్న కష్టాలను స్వయంగా చూసిన డాక్టర్.. వారి కోసం వాటర్ ట్యాంకు నిర్మించారు. పెందుర్తిలో వృద్ధుల ఆశ్రమంలో రూ.12 లక్షల నిధులతో, నరవ వద్ద అనాథ పిల్లల ఆశ్రమంలో రూ.8 లక్షల వ్యయంతో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించారు.

'జగనన్నకు చెబుదాం' పురోగతిపై సమీక్ష

మహారాణిపేట : గర్భిణుల్లో రక్తహీనతను నివారించేందుకు వైఎస్సార్ సంపూర్ణ పోషకాహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాం వంటి అంశాల పురోగతిపై జిల్లాల వారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో నాడు నేడు కింద నిర్వహిస్తున్న పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. విశాఖ నుంచి కలెక్టర్ఎ. మల్లికార్జున, జిల్లా అధికారులు పాల్గొన్నారు.







హత్య చేసి.. హత్యకు గురై..

- కిరాయి ఇచ్చిన వ్యక్తుల చేతిలో హతం
- గండిగుండానికి సమీపంలో ఒడిశా వాసి మృతదేహం వెలికితీత
- శవం కుళ్లిపోయేందుకు 25 కిలోల ఉప్పు వాడిన నిందితులు
- సంఘటన స్థలం వద్దే పోస్టుమార్టం



నిందితుడు రాజేటి కృష్ణ




మృతుడు రాజేష్ (ఫైల్)



మృతదేహాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆనందపురం: కిరాయికి హత్య చేసిన వ్యక్తే.. కిరాయి ఇచ్చిన వ్యక్తుల చేతిలో హతమయ్యాడు. ఒడిశాకు చెందిన వ్యక్తిని హత్య చేసి గండిగుండానికి సమీపంలో కొండపై గల కందకంలో పడేయగా ఆనందపురం పోలీసుల సాయంతో ఒడిశా పోలీసులు దర్యాప్తు జరిపి కేసును ఛేదించారు. శుక్రవారం వెలుగు చూసిన సంఘటన వివరాలివీ.. ఒడిశా రాష్ట్రం గుణపురం ప్రాంతానికి చెందిన రాజేటి కృష్ణ, అతని బావమరిది గోవింద్, వడ్డాది రాజేష్ అలియాస్ రాజా స్నేహితులు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కృష్ణ, ఒడిశాలోని గుణుపురానికి చెందిన సమాజ సేవకుడు గౌరి ప్రసాద్ మిశ్రాల మధ్య ల్యాండ్ సెటిల్‌మెంట్ తగదాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా కృష్ణ గతేడాది నుంచి వ్యాపారం నిమిత్తం విశాఖలోనే ఉంటున్నాడు. ఇటీవల కృష్ణ, గౌరి ప్రసాద్‌ల మధ్య వివాదాలు మరింత ఎక్కువయ్యాయి. దీంతో గౌరి ప్రసాద్‌ను మట్టుబెట్టాలని కృష్ణ పథకం వేశాడు. కృష్ణ తన బావమరిది గోవింద్‌తో కలిసి తన మిత్రుడైన రాజేష్‌తో ఆ విషయం చర్చించాడు. గౌరిప్రసాద్‌ను మట్టుబెడితే రూ.15 లక్షలు ఇస్తానని బేరం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు రాజేష్‌కు అడ్వాన్స్‌గా రూ.2 లక్షలను వారు అందజేశారు. రాజేష్ మే 13న గౌరీ ప్రసాద్ మిశ్రాను ఒడిశాలోనే తుపాకీతో కాల్చి చంపేశాడు. అప్పటి నుంచి రాజేష్ పరారీలో ఉన్నాడు. తనకు రావాల్సిన రూ.13 లక్షల సుపారీ సొమ్ము ఇవ్వాలని రాజేష్ తరచూ కృష్ణను అడగడం మొదలుపెట్టాడు. ఎంతకూ ఇవ్వక పోవడంతో హత్య సంఘటన విషయం పోలీసులకు చెబుతానని రాజేష్.. కృష్ణను బెదిరించాడు. అదే సమయంలో గౌరి ప్రసాద్ హత్య కేసును పోలీసులు చురుగ్గా దర్యాప్తు చేస్తున్నారు. దీంతో తీవ్ర ఒత్తిడికి గురైన కృష్ణ.. రాజేష్ అడ్డు తొలగించుకుంటే డబ్బులు చెల్లించనవసరం లేదని, హత్య కేసు నుంచి బయట పడవచ్చని భావించాడు. ఈ మేరకు రాజేష్‌కు కృష్ణ కబురు పంపాడు. విశాఖపట్నం వస్తే మిగతా రూ.13 లక్షలు చెల్లిస్తానని చెప్పాడు. దీంతో ఈ నెల 19న రాజేష్ రైలులో విశాఖపట్నం చేరుకున్నాడు. కృష్ణతో పాటు అప్పటికే విశాఖలో ఉన్న గోవింద్ రాజేష్‌ను కలిశారు. మొదట వారిద్దరూ రాజేష్‌ను బెదిరించారు. ఎంతకీ లొంగక పోవడంతో పార్టీ చేసుకుందామని చెప్పి వారిద్దరూ రాజేష్‌ను గండిగుండం వైపు తీసుకొని వచ్చారు. ఈ లోగా రాజేష్ బెంగళూరులో ఉంటున్న తన తల్లి లక్ష్మికి ఫోన్ చేసి వారిద్దరూ బెదిరిస్తున్నారని.. భయంగా ఉందని చెప్పాడు. అప్పటి నుంచి రాజేష్ ఫోన్ పనిచేయక పోవడం, అతని నుంచి ఎటువంటి సమాచారం లేక పోవడంతో అతని తల్లి ఈనెల 25న గుణుపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి జరిగిన విషయం చెప్పింది. ఈ మేరకు ఒడిశా పోలీసులు కృష్ణ, గోవిందలను అదుపులోకి తీసుకుని విచారించారు. తామే రాజేష్‌ను హతమార్చినట్టు వారు పోలీసులకు వెల్లడించారు. రాజేష్‌కు మద్యం పట్టి తాడుతో ఉరివేశారు. అనంతరం ఆనందపురం మండలంలోని గండిగుండం శివారున కంబాలకొండ పైన 10 అడుగుల లోతు గల కందకంలో శవాన్ని పూడ్చిపెట్టారు. హత్య చేసి కందకంలో మృతదేహం పడేసిన రెండు రోజుల తర్వాత నిందితులు అక్కడకు వెళ్లారు. శవం కుళ్లి పోవడానికి 25 కిలోల ఉప్పును వాడారు. తర్వాత దానిపై మట్టి కప్పారు. కాగా.. శుక్రవారం నిందితుడు కృష్ణను తీసుకుని సంఘటనా స్థలానికి వెళ్లారు. కుళ్లిపోయిన దశలో ఉన్న శవాన్ని వెలికి తీశారు. రాజేష్ తల్లి లక్ష్మి, భార్య మంగ శవాన్ని గుర్తుపట్టిన అనంతరం భీమిలి ఆస్పత్రి వైద్యులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అక్కడే దహన సంస్కారాలు చేశారు. ఆనందపురం సీఐ రామచంద్రరావు, ఎస్ఐ నరసింహమూర్తి కేసు దర్యాప్తులో ఒడిశా పోలీసులకు సహకరించారు.





సాక్షి క్లాసిఫైడ్స్

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft.
NEW FLATS
VAISAKHI SKYLINE
Yandada, Vizag.
8184815118
8520957200

WANTED LAND FOR DEVELOPMENT
- అభివృద్ధి చేసేందుకు ఖాళీ స్థలాలు కోసం చూస్తున్నాము.
- మీరు మీ స్థలాన్ని అభివృద్ధి చేయాలని చూస్తున్నారా.
- మేము మీ స్థలాన్ని అభివృద్ధి చేస్తాం. కనీసం 100 చ.గ.లు ఉండాలి, అంతకు మించి ఉన్నా పర్వాలేదు.
- స్థలం యజమానులు స్వంతంగా ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది ఫోన్ నెం. సంప్రదించగలరు.

92921 05878



FLAT FOR SALE

■ Ready to Occupy 3 BHK (N/1365 & S/1345 Sft) Premium Construction Behind RK Function Hall Sujathanagar. Ph : 77991 01270, 86391 19982 [V-2525]

■ Ready to move 2bhk 1100sft E/W face flats for sale in vmrda layout & pollutions free zone, rera approved at ragarapuvalasa 9866746418 [G-7156]

HOUSE FOR SALE

■ గాజువాక తుంగ్లాంలో 120 గజాలలో 2 ఫ్లోర్లున్న ఇల్లు 50 లక్షలు అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. సంప్ర : 73864 14017 [V- 4604]

■ పెందుర్తి మారుతి షోరూం వెనుక 125 గ॥ S/Fలో సెల్లార్ + 2 BHK (A) & 167 చ॥గ॥ N/Fలో ఇండి పెండెంట్ ఇల్లులు & స్థలములు అమ్మకం. ఫోన్ : 98853 57879, 99854 49346 [V- 2502]

LEASE / RENT

■ చినముషిడివాడ జం॥ నుండి 1/2 కి.మీలో 3 ఫ్లోర్స్ (ఫ్లోర్ వైజ్ 2000 Sft.) 6000 Sft (Opp : బస్టాప్ 60 Ft రోడ్) కమర్షియల్ లీజు / అద్దె పద్ధతిపై కలదు. ఫోన్ : 98495 54873 [V- 2488]

PLOT FOR SALE

■ ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ దగ్గర వెంటనే ఇల్లు కట్టుకొనుటకు VMRDA అప్రూవ్డ్ Plots (1) 77 గజాలు రూ॥ 9 లక్షలు. (2) 128 గ॥ రూ॥ 14 లక్షలు. (3) 133 గ॥ రూ॥ 15 లక్షలు. ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 73308 11149 [V- 2742]

■ దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా 3 కి.మీ. దూరంలో, కోరాడ, గెద్దపేట నందు ఊరికి ఆనుకొని శుభగృహ వెంచర్ నందు 275 చదరపు గజాలు, నార్త్, వెస్ట్ కార్నర్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 83286 05065, 88859 18909 [V-1956]

■ Plot For Sale Near Bhogapuram Plot No. E-182 166 Sq.yds Kohinoor Gateway Executives VUDA Approved Layout Developed by Building Blocks Bantupally Village. Ph : 77020 01857, 77299 33106 [V-1957]

■ 5 లక్షలకే 100 గజాలు : 133, 150 గజాలు 20 బిట్లు, GVMC స్టీల్ ప్లాంట్‌కి 7 కి.మీ. చాలా తక్కువ ధరకే ఇంటి స్థలం. EMI ఫెసిలిటీ కలదు. ఫోన్ : 70936 32399 [V- 4603]

■ పరవాడ దగ్గర సకల సదుపాయాలతో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఉన్న అప్రూవ్డ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 90000 73344 [V- 794568]

RENT

■ 2200 sq.ft, E/F, 3bhk,spacious Apartments in LB Colony for rent . Perfect vasthu. Bank & Govt Employees only. Nr"ushodhaya jn", 9701672950 [C-785871]

SITE FOR SALE

■ 220 గజాలు సైడ్ బై సైడ్ 2 ఫ్లాట్స్ వెస్ట్ ఫేసింగ్ ఉడా అప్రూవ్డ్ 2 ప్లాట్లు అమ్మకంనకు కలదు. తగరపువలస, విశాఖపట్నం. ఫోన్ : 92900 76667 [V- 794574]



GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10745]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.స్పాట్‌క్యాష్ ✆ 8886 177 699 [B-1165678]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794657]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1960]



■ Wanted Teachers for VIII - X (English Social) & LKG - 3rd std (English & EVS.) Little Garden School, Town Kotha Raod Near Reading Room. Ph : 98486 97336 [V- 6164]

■ Wanted NET / Xerox Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16 Ph : 98482 81659, 90009 20204 [V- 1966]

■ Priyanka's Vidyodaya High School, Near Neelamma Vepachettu, Vizag. Wanted Teachers : 8th - 10th : Maths, English, Computers, Telugu & 5th : SPL. Hindi. Walk-in-with CV. Contact : 81251 80019, 81860 68768, 99850 66198 [V- 8710]

■ హౌస్‌కీపింగ్: హోటల్ మేనేజ్‌మెంట్‌లో అనుభవం గల (M/F) వారు కావలెను. సెక్యూరిటీ గార్డ్స్ : హైట్ 5.7 ఉండి, హిందీ మాట్లాడడం వచ్చిన (M/F) వారు కావలెను. శాలరీ : జీతం : 18,000/- + P.F. + ESI. ఫుడ్, రూం ఫ్రీ. ఫోన్ : 91001 03011, 93099 87957 [V-1972]

■ వైజాగ్ సిటీ పరిధిలో డోర్ టూ డోర్ సర్వే వర్క్ చేయడానికి ఆసక్తి కలిగిన యువతీ, యువకులు కావలెను. అర్హత : 10th, Inter, మంచి జీతం. సాయినగర్, మద్రిపాలెం. ఫోన్ : 81792 19564 [V- 10743]

■ Wanted Exp. Teacher to Teach Maths, Physical Science, Biology, English, Hindi in Tuition Centre for CBSE, ICSE Students, timings : 5:00 PM to 9:30 P.M & 6:00 AM to 8:00 AM Near 80 Feet Road Junction, Akkayyapalem, VSP-16. Ph :83418 52645 [V- 3688]

■ Marketing / Sales Representative (Experience required) Age : 22 to 35 Male Only. Salary : 25000/- + Incentive. Cell : 99669 66099 [V- 10755]

■ Wanted Male Marketing Executives. Male Class Incharges, Male Computer Operators, Male Cashiers. Qualification: Any Degree. Salary: 13000/- to 21000/-. Experienced Persons Preferrable. Age: 25-45. Job Location: Vizag & Gajuwaka. Master Minds College. Contact: 9248713330, 8008556073 [G-4402]

■ Wanted Exp, Qua Regular Physics -1 post (30k pm), IIT Chemistry -1 post (32k pm) with free food & accom. Contact: 9490551116 9319979999 St.Antonys high school, Porumamilla, YSR Kadapa (district). [C-1161050]

■ Wanted English Teacher- 6th to 10th Class. Primary and Science Teachers for Middle School in Madhurawada. Contact:8309658719, 8096077555. [C-1216551]

■ ప్రముఖ ఫెర్టిలిటీ సెంటర్‌లో పనిచేయుటకు డాక్టర్లు కావలెను. M.D, D.G.O, Gynacologist (ART Trained) MBBS, BAMS, BHMS. Salary Negotioble. Con : Z.P. Junction, Vizag. ✆ 96525 67886 [OA-968]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K ఫోన్: 9848571888 [H-189301]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించినపిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కాలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

'30 వేల దొంగ ఓట్ల సృష్టికర్త వెలగపూడి'



విజయనిర్మల

ఎంవీపీ కాలనీ: తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తన అనుచరుల ద్వారా 30 వేలకు పైగా దొంగ ఓట్లు సృష్టించారని వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆరోపించారు. కొద్ది రోజులుగా నియోజకవర్గంలో ఓట్లు పెద్ద ఎత్తున తొలగించారంటూ వెలగపూడి రాద్ధాంతం చేస్తుండడంపై ఆమె శుక్రవారం స్పందించారు. రాష్ట్రంలోని ఎన్నికల అధికారుల సూచన మేరకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసిందన్నారు. ఇందులో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు ఉన్నట్టు గుర్తించిన సిబ్బంది పూర్తి పరిశీలన అనంతరం తొలగించారని స్పష్టం చేశారు. దీనిపై వెలగపూడి ఫిర్యాదు చేయగా ప్రభుత్వం మరోసారి ఓట్ల తొలగింపుపై ఇంటింటి సర్వే చేసి, అవన్నీ దొంగ ఓట్లుగా మరోసారి నిర్ధారించిందన్నారు. ఈ సర్వేలో ఒకే డోర్ నంబర్‌లో 10 మందికి పైగా ఓట్లు ఉన్న 2,491 కుటుంబాలను ఎన్నికల సిబ్బంది గుర్తించినట్టు పేర్కొన్నారు. దీన్ని బట్టి నియోజకవర్గంలో వెలగపూడి ఏ స్థాయిలో గతంలో దొంగ ఓట్లు సృష్టించారో అర్థమవుతోందన్నారు. ఓట్ల తొలగింపుపై బహిరంగ చర్చకు రావాలని వెలగపూడికి సవాల్ విసిరారు.

టీచర్ మందలించారని విద్యార్థినుల పరార్

- గంటలోనే పట్టుకున్న పోలీసులు

ఉక్కునగరం: స్కూల్‌లో టీచర్ మందలించారని మనస్తాపంతో ఇద్దరు విద్యార్థినులు వేరే ప్రాంతానికి వెళ్లిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు సకాలంలో స్పందించి స్టీల్‌ప్లాంట్ పరిసరాల్లో వారిని పట్టుకున్నారు. కూర్మన్నపాలేనికి చెందిన ఎం.రవిచంద్ర కుమార్తె(12), వాడ చీపురుపల్లికి చెందిన కొరుప్రోలు నాయుడు కుమార్తె(13) ఉక్కునగరం డీపాల్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం యథావిధిగా పాఠశాలకు వెళ్లిన వీరిని టీచర్ చూసి రాయవద్దంటూ మందలించారు. దీంతో మనస్తాపంతో స్కూల్ వదిలిన తర్వాత ఇంటికి వెళ్లకుండా వేరే ఊరు వెళ్లి పోవడానికి వారిద్దరూ నిర్ణయించుకున్నారు. సాయంత్రం వారు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి వాకబు చేశారు. వారు స్కూల్ నుంచి వెళ్లిపోయారని సిబ్బంది ఇచ్చిన సమాచారంతో స్టీల్‌ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ పర్యవేక్షణలో సీఐ వి.శ్రీనివాసరావు నేతృత్వంలో ఐదు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పాఠశాల సిబ్బంది కూడా వెతకడం మొదలుపెట్టారు. గంట వ్యవధిలో వారిని దేశపాత్రునిపాలెంలోని గుడి వద్ద పట్టుకున్నారు. వారిని పాఠశాలకు తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

రూ.50 కోట్లతో ఏసీపీ ఫ్యాక్టరీ



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న సంస్థ ప్రతినిధులు

సీతమ్మధార: అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అల్యూమినియం కాంపోజిట్ ప్యానెల్(ఏసీపీ) ఉత్పత్తుల ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినట్లు మేనేజింగ్ డైరెక్టర్ పవన్ హీరావత్ అన్నారు. డైమండ్ పార్కు దరి ఓ హోటల్‌లో శుక్రవారం సంస్థ ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. విజయనగరం జిల్లా భోగాపురంలో రూ.50 కోట్ల వ్యయంతో ఫ్యాక్టరీని నిర్మించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానం అద్భుతంగా ఉందని.. సింగల్ విండోలో అప్లికేషన్ పెట్టిన వెంటనే అనుమతులన్నీ వచ్చాయన్నారు. ఎనిమిది నెలల్లోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేసి ఈ నెల 25న లాంఛనంగా ఉత్పత్తి ప్రారంభించినట్లు తెలిపారు. సుమారు వంద మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ఇంటర్నేషనల్ ఫౌండర్ నిఖిల్ చౌదరి పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ సహకారంతో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అల్యూమైజ్ సంస్థ సీఈవో సుభాష్ చౌదరి మాట్లాడిన అనంతరం సంస్థ ఉత్పత్తులను ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు వాసుపల్లి జానకిరాం పాల్గొన్నారు.





